# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## 'ధరణి'తో వెంటనే పట్టాదారు పాస్‌బుక్



చిల్పూరు,నవంబర్ 21 : భూమి కొనుగోలు చేసినా, విక్రయించినా ఇరువురికీ సమస్యలు లేకుండా వెంటనే రిజిస్ట్రేషన్ అయ్యేలా ధరణి పోర్టల్ ఉపయోగపడుతున్నది. ఒకప్పుడు తహసీల్దార్ ఆఫీసు చుట్టూ రైతులు తిరగాల్సి వచ్చేది. లంచాలు ఇస్తేనే వీఆర్వోలు, పట్వారీల రిజిస్ట్రేషన్ చేసేవారు. రైతుల బాధలు గమనించిన సీఎం కేసీఆర్ ధరణి తీసుకొచ్చి శాశ్వత పరిష్కారం చూపారు. ఒక రోజు ముందు స్లాట్ బుక్ చేసుకుంటే చాలు. మరుసటి రోజు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. పాస్‌బుక్ కూడా తొందరలోనే వస్తున్నది. ఇలాంటి సదుపాయాన్ని కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకించడం సరైంది కాదు. మళ్లీ బీఆర్ఎస్ పాలన వస్తుంది. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ సార్ ఎన్నో మంచి పనులు చేశారు. రైతుల మద్దతుతో సీఎంగా కేసీఆర్ మూడోసారి అధికారం చేపడుతారు.

–తాళ్లపల్లి జగన్నాథం, రైతు, చిన్న పెండ్యాల

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE



★ రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316683

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565



జనగామ మండలం ఎల్లంలలోని తన వ్యవసాయ భూమిలో పొలం పనులు చేస్తున్న రైతు సిద్ధులు

## వ్యవసాయంపై రేవంత్‌కు అవగాహన లేదు..

జనగామ రూరల్, నవంబర్ 21: వ్యవసాయంపై కాంగ్రెస్ నేత రేవంత్‌రెడ్డికి రవ్వంతా కూడా అవగాహన లేదు. కాంగ్రెస్ హయాంలో రాత్రిపూట కరెంట్‌తో చాలా ఇబ్బందులు పడ్డాం. పాములు, తేళ్లు కరిచి అనేక మంది రైతులు చనిపోయారు. బాయికాడికి పోతే కరంట్ ఎప్పుడు వస్తుందో తెలిసేది కాదు. వేసిన పంటలకు నీరందక ఎండిపోయేవి. రేవంత్ రెడ్డి 3 గంటల కరంట్ సరిపోతుందని అంటుండు. మూడు గుంటల మడి కూడా సరిగా పారదు. కేసీఆర్‌కు రైతుల బాధలు తెలిసినోడు కాబట్టి రైతులకు పంట పెట్టుబడి ఇస్తుండు. రైతులు మరణిస్తే రైతుబీమా అందిస్తుండు. ఇన్నేండ్లు ఎవుసం చేస్తున్న మాకు తెల్వదా. ఇప్పుడున్న మోటర్లతో మాకేమైనా ఇబ్బందవుతున్నదని రేవంత్‌రెడ్డికి ఎవరైనా చెప్పారా..? తెలంగాణ సర్కారు ఉచితంగా నాణ్యమైన విద్యుత్ నిరంతరం ఇస్తుంది. బోర్లు, బావులు పారేటట్లు చేస్తున్నది. వ్యవసాయం బాగున్నప్పుడు కాంగ్రెస్ నాయకులు రైతులను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నరు. ఈ ఎన్నికల్లోనూ మేము కేసీఆర్ సార్‌కే మద్దతు ఇస్తున్నం.

–చిట్టె సిద్ధులు, రైతు, ఎల్లంల

## ఒకప్పుడు వీఆర్వోలతో అన్నదాతలు ఇబ్బందులుపడ్డరు..



పాలకుర్తి రూరల్, నవంబర్ 21 : సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకురాక ముందు వీఆర్వోలతో గోస పడ్డాం.. నానా అవస్థలు పడ్డాం.. పైసలిస్తేనే పనులు చేసేటోల్లు. గతంలో నాకు ఉన్న వ్యవసాయ భూమిని వీఆర్వో, వీఆర్ఏ మరొకరి పేరున రికార్డుల్లో ఎక్కించారు. మళ్లీ నా భూమి నా పేర మీద రావడానికి వీఆర్వోల చుట్టూ తిరిగిన. కాళ్లు అరిగేలా తిరిగినా ఫలితం లేకుండా పోయేది. లంచం ఇస్తేనే మళ్లీ నా భూమి నాకు వచ్చింది. ధరణి రాక ముందు వీఆర్వోలు లంచాలు తీసుకునేవారు. భూముల మార్పిడితో గ్రామాల్లో గొడవలు జరిగేవి. కోర్టుల చుట్టూ తిరిగేది. ఇప్పుడు సీఎం కేసీఆర్ ధరణి తెచ్చినంక మనం పోయి సంతకం పెడితేనే భూమి మార్పిడి జరుగుతుంది. కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు ధరణి తీసేస్తే రైతుల మధ్య గొడవలు జరుగుతయి. భూముల కోసం గతంలో ఎంతో మంది కొట్టుకు చచ్చారు. మనం చూశాం. పాత పట్టాదారు చట్టంతో పహాణీలో పొద్దున ఓ రైతు పేరు ఉంటే సాయంత్రం మరో రైతు పేరు వస్తాది. వీఆర్వోలు ఇష్టారీతిన భూములు మారుస్తారు. భూములు మారిన విషయం రైతులకే తెలియదు. ఎప్పుడో ఏడాదికో రెండేళ్లకో ఓ సారి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి చూస్తే రికార్డుల్లో అసలు రైతు పేరు ఉండదు. దీంతో రైతు బంధుకు ఇబ్బందులు పడుతారు. పైసల కోసం రైతుల మధ్య ఘర్షణలు జరుగుతాయి. సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణితో కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నా మెజారిటీగా రైతులకు లాభం జరుగుతోంది. ధరణితో రైతుల్లో ధీమా పెరిగింది. సీఎం కేసీఆర్ రైతుల పాలిట దేవుడు. ధరణి జోలికి కాంగ్రెస్ నాయకులు వస్తే కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలుపుతరు.

–ముస్కు ఉప్పలయ్య రైతు ఈరవెన్ను

## కాంగ్రెస్ నమ్మితే రైతులు గోసపడుతరు..



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 20 : సమైక్య పాలనలో సాగునీరు లేక సమయానికి కరెంటు రాక, వేసిన పంటలు ఎండిపోయేవి. వ్యవసాయానికి తెచ్చిన అప్పులు పెరిగి కుటుంబ పోషణ కోసం చాలా మంది రైతులు వలస వెళ్లేవారు. రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ రాష్ట్రం బాగుండాలంటే ముందుగా రైతులు బాగుండాలని 24 గంటలు నిరంతర ఉచిత కరెంటు ఇస్తున్నారు. సాగునీటి సమస్యను పరిష్కరించి రెండు పంటలకు నీరు అందిస్తున్నారు. దీంతో వలస వెళ్లిన రైతులు తిరిగి తమ గ్రామాలకు వచ్చారు. వ్యవసాయం చేస్తూ ఇప్పుడిప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. 24 గంటల కరెంటు వల్లనే మా రైతుల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయి. కానీ కాంగ్రెస్ నేతలు వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలు అని మాట్లాడుతున్నరు. రేవంత్ రెడ్డికి మా రైతుల బాధలు ఏం తెలుసు. భార్య, పిల్లలను వదిలి చీకట్లో బావుల వద్ద నిద్రించి వ్యవసాయం చేస్తే అప్పుడు తెలుస్తుంది. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులు నట్టేట మునిగిపోవాల్సిందే. అందుకే మేము కేసీఆర్ సార్‌కు అండగా ఉంటం. కారు గుర్తుకు ఓటేస్తం.

–ఏదునూరి రమేశ్, రైతు, స్టేషన్ ఘన్‌పూర్

## మళ్లీ కరెంట్ కోతలను రైతులు భరించలేరు..



తరిగొప్పుల, నవంబర్ 21: కాంగ్రెస్ హయంలో కరెంట్ కోతలతో రైతులు బాధపడ్డరు. బావుల్లో నీరున్నా ఎకరం, రెండెకరాలు పారుడే కష్టంగా ఉండేది. తెలంగాణ రాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తున్నరు. నాణ్యమైన విద్యుత్‌తో రైతులు పంటలు పండించుకుంటున్నరు. 5 హెచ్‌పీ మోటర్‌తో వ్యవసాయం చేస్తున్నం. కాంగ్రెస్ నాయకులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటున్నరు. ఇది సాధ్యం కాదు. ఖర్చు ఎక్కువ అవుతుంది. బోర్లు ఎండిపోయే పరిస్థితి వస్తది. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే నానా ఇబ్బంది పడాల్సి వస్తుంది. 3 గంటల కరెంట్ ఇస్తే పొలాలకు నీళ్లు సరిపోక పంటలు ఎండిపోతాయి. కరెంట్ కష్టాలు మళ్లీ మొదలవుతయి. కేసీఆర్ సార్ అన్నివర్గాల కోసం అభివృద్ధి పనులు చేశారు. రైతులకు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నారు. అందుకే మళ్లీ బీఆర్ఎస్ పాలన ఉండేలా కేసీఆర్ సార్‌ను గెలిపిస్తం.

–భట్టు సురేందర్ రెడ్డి, రైతు, అంకుషాపూర్

## ఒకప్పుడు కరెంటు కోసం గోసపడ్డం..



బచ్చన్నపేట, నవంబర్ 21 : పదేళ్ల క్రితం కరెంటు కోసం గోసపడ్డం.. రోడ్లెక్కి ధర్నాలు, సబ్‌స్టేషన్ల ముట్టడి చేసినం. రోడ్లకు అడ్డంగా కట్టెలు పెట్టి నిరసనలు తెలిపినం. రాత్రి పూట కరెంటు పెట్టేందుకు బాయికాడికి పోతె భయంగా ఉండేది. లోవోల్టేజీతో మోటర్లు కాలిపోయేది. కానీ నేడు తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ మా బాధలు తీర్చిండు. రాత్రి, పగలు 24 గంటలు కరంటు ఇస్తున్నరు. లోవోల్టేజీ లేదు. ఎంచక్కా పంటలు పండిస్తున్నం. మోటర్లు కాలుడు లేదు. దర్జాగా ఎవుసం చేస్తున్నం. పంటలకు పెట్టుబడి కింద రైతుబంధులో పైసలు ఇస్తున్నరు. సీఎం కేసీఆర్ సార్ వడ్లు కొనేందుకు కొనుగోలు కేంద్రాలు పెట్టిండు. ఇంకేం కావాలే ఒక రైతుకు. కాంగ్రెస్ నాయకులు అధికారం కోసం అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నరు. మేమంతా కేసీఆర్ సార్‌కే ఓటేస్తం.

–ఉమెంతల ఉపేందర్‌రెడ్డి, రైతు, ఆలీంపూర్

## 'ధరణి' లేకుంటే భూసమస్యలు పెరుగుతయ్..



జనగామ రూరల్, నవంబర్ 21: తెలంగాణ సర్కారు తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులకు మేలు జరుగుతున్నది. తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ వెంటనే పూర్తవుతున్నది. భూములు అమ్మిన, కొనుగోలు చేసిన వారి వేలిముద్రల ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తయి పట్టా పాసుబుక్‌లో పేరు నమోదు చేస్తున్నారు. కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే ధరణి తీసేసి భూమాత ఫోర్టల్ ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. దీనిపై రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఉన్న పటేల్, పట్వారీ వ్యవస్థలను తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ యత్నిస్తున్నది. దీనిని రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నరు.

– కొర్ర కాల్‌రాం నాయక్, రైతు, కొర్రతండా జనగామ

## 'ధరణి'తో రైతులు దర్జాగా ఉన్నరు..



కొడకండ్ల, నవంబర్ 21 : తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ సార్ సాగునీటి ప్రాజెక్టులు నిర్మించారు. దీంతో పంటలకు నీరందుతున్నది. భూముల సమస్య ఉండొద్దని, రైతుల కోసం ధరణి తెచ్చిండు. భూములు అమ్మిన వారు, కొన్న వారికి ఇబ్బందులు లేకుండా వెంటనే రిజిస్ట్రేషన అయ్యేలా ధరణి పోర్టల్ ఉపయోగంలోకి తెచ్చారు. దీంతో రైతులు ఎలాంటి సమస్యలు లేకుండా భూములు దున్నుకుంటున్నరు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఓట్లేసేస్తే ధరణి తీసేస్తమని అంటున్నరు. ధరణి రైతులకు దర్జాగా ఉపయోగపడుతున్నది. అందుకే మళ్లీ కేసీఆర్ సార్‌నే సీఎం చేయాలె.

– బెల్లంకొండ యాదగిరి, లక్ష్మక్కపల్లి, కొడకండ్ల.

## కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు..



నెల్లికుదురు: తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో ఎలాంటి భూ సమస్యలు లేకుండా దర్జాగా ఉన్నాం. గతంలోని మాన్యువల్ పద్ధతిలో రికార్డులు రాసి, భద్రపరిచేవారు. దీంతో రైతులు అరిగోపడ్డారు. భూమి ఒకరిది..కాస్తులో మరొకరు ఉండేవాళ్లు. దళారుల రాజ్యం నడిచేది. క్షేత్రస్థాయిలో భూమిని ఒకరు సాగు చేస్తే, పట్టా మాత్రం ఇంకొకరి పేరుతో ఉండేంది. దున్నేదొకడైతే భూమి పట్టాలను బ్యాంకుల్లో పెట్టి రుణం తీసుకునేది మరొకరు ఉండేది. ఉన్న భూమి కంటే మాన్యువల్‌గా ఎక్కువ భూమికి పట్టాలు చేసేది. కేసీఆర్ ధరణి పోర్టల్ తెచ్చినంక దళారి వ్యవస్థ పూర్తిగ పోయింది. రైతులు ధైర్యంగా ఉన్నరు.

– నల్లాని ప్రవీణ్ రావు, మునిగలవీడు